బీఆర్ఎస్ పాలన..ప్రజారంజకం

● మూడోరోజు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ● పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అభిమానులు

సుల్తాన్‌బజార్ : జియాగూడ గోపీ హోటల్ వద్ద బీఆర్ఎస్ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు యాద శ్రీనివాస్‌గుప్తా, జియాగూడ డివిజన్ అధ్యక్షుడు నరహరిచారి, ఉల్కుందకార్ దిలీప్‌కుమార్

అంబర్‌పేట : రెడ్ బిల్డింగ్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి తదితరులు

మెహిదీపట్నం : లంగర్‌హౌస్ లక్ష్మీనగర్ చౌరస్తాలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఉద్యమ కారులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో భాగంగా స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

అంబర్‌పేట : మిఠాయిలు పంచిపెడుతున్న మాజీ కార్పొరేటర్ కె. పద్మావతిడీపీరెడ్డి



ముషీరాబాద్ : పారిశుధ్య కార్మికులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో వేడుకల్లో పాల్గొన్న డివిజన్ అధ్యక్షుడు చెన్నబత్తి లక్ష్మీనారాయణ

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్లు రాంనా రాయణయాదవ్, ఊర్మిళ బాయి సింగ్, నాయకులు కేడీ దినేశ్‌కుమార్, టి.అనిల్, వినోద్‌కుమార్, సోమశేఖర్ కురుమ, రాజుముదిరాజ్, కిషన్‌లాల్

అంబర్‌పేట : కోరంటి దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

చిక్కడపల్లి : గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

గోడేకిఖబర్ జ్ఞాన్‌బాగ్ కాలనీలో నిర్వహించిన తెలంగాణ అవతరణ దినోత్సవాల్లో పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అశీష్‌కుమార్ యాదవ్, సురేశ్ ముదిరాజ్, కోటి శైలేశ్ కురుమ, జగపతి సాయికుమార్ - అబిడ్స్

నేడే ఓట్ల లెక్కింపు.. ఏర్పాట్లు పూర్తి

అబిడ్స్, జూన్ 3: పార్లమెంట్ ఎన్నికలలో ప్రధాన ఘట్టమైన ఓట్ల లెక్కింపు మంగళవారం నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపును ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కట్టుదిట్టమైన భద్రతలో స్ట్రాంగ్‌రూంలో ఉంచిన ఈవీఎంలను పార్టీ అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్‌లు, ఎన్నికల పర్యవేక్షకుల సమక్షంలో కౌంటింగ్ హాల్‌లోకి తీసుకు వచ్చి ఉదయం ఎనిమిది గంటల నుంచి ఓట్ల లెక్కింపును ప్రారంభిస్తారు.

మొత్తం 17 రౌండ్‌లలో లెక్కింపును పూర్తి చేసిన తరువాత అభ్యర్థుల సమక్షంలో ఓ పోలింగ్ బూత్‌ను డ్రా ద్వారా ఎంపిక చేసి వీవీ ప్యాట్ ద్వారా ప్రింట్ ఐన స్లిప్‌లను కూడా లెక్కించడం జరుగుతుంది. సీఆర్‌పీఎఫ్, స్పెషల్ పోలీస్, రాష్ట్ర పోలీసుల ద్వారా మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.. వి. విక్టర్

గోషామహల్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపునకు 14 టేబుల్‌లను ఏర్పాటు చేశాం. 17 రౌండ్‌లలో మొత్తం ఓట్ల లెక్కింపు పూర్తికానుంది. ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాం. పాస్ తీసుకున్న పార్టీ ఏజెంట్‌లను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తాం. ఎలాంటి గాడ్జెట్‌లను కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించం.

అంబర్‌పేట : సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వచ్చే అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఈవీఎంలను నారాయణగూడలోని రెడ్డి మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లో భారీ బందోబస్తు మధ్య భద్రపరిచారు. దీన్ని పోలీసుల, జిల్లా ఎన్నికల అధికారులు పరిశీలించారు. ఓట్ల లెక్కింపు రోజున 144 సెక్షన్ విధిస్తున్నట్లు ప్రకటించారు. అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలోని ఓట్లను 17 రౌండ్లలో లెక్కించనున్నారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. రౌండ్ రౌండ్‌కు వచ్చే ఫలితాలను తెలియజెప్పేందుకు డిజిటల్ స్క్రీన్, పబ్లిక్ అడ్రస్‌సిస్టం ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గం అసిస్టెంట్ ఎన్నికల అధికారి అపర్ణ తెలిపారు.

ఓట్లు లెక్కింపు చేసే నారాయణగూడలోని రెడ్డి కళాశాల

కోఠిలోని మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రం

మెహిదీపట్నం : గుడిమల్కాపూర్‌లో ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, కోడూరి శ్రీధర్‌సాగర్, పట్లూరి రఘు, గంగరాజు

కాచిగూడ : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డివిజన్ అధ్యక్షురాలు డాక్టర్ శిరిషాయాదవ్ ఆధ్వర్యంలో లింగంపల్లి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాతోపాటు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కవాడిగూడ : బండమైసమ్మనగర్ చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్

సుప్రాస్వరాజ్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన మంగళ్‌హాట్ కార్పొరేటర్ ఎం. శశికళ కృష్ణ

సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న చార్మినార్ కాంగ్రెస్ మాజీ ఇన్‌చార్జి, సీనియర్ నాయకులు కె. వెంకటేశ్

రోబోటిక్ ఓపెన్ హార్ట్ సర్జరీ ద్వారా మంచి ఫలితాలు

చిక్కడపల్లి, జూన్ 3 : ప్రతి ఒక్కరూ గుండె వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ హృదయ వైద్యులు పద్మశ్రీ డాక్టర్ ఏ గోపాల కృష్ణ గోఖలే అన్నారు. సోమవారం చిక్కడపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓపెన్ హార్ట్ సర్జరీలో అనేక మార్పులు వచ్చాయని, రోగి ఇబ్బందులు పడకుండా రోబోటిక్ ఓపెన్ హార్ట్ సర్జరీ చేస్తున్నట్లు తెలిపారు. సర్జరీ సమయంలో రోగికి తక్కువగా రక్తస్రావం కావడంతోపాటు ఇన్‌ఫెక్షన్లు రావని పేర్కొన్నారు.

ఆయుర్వేద వైద్యశిబిరానికి విశేష స్పందన

లింగంపల్లిలోని రాఘవేంద్రస్వామి ఆలయం ఎదురుగా న్యూలైఫ్ ఆయుర్వేదిక్ ఆయిల్ థెరపీ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని ఆయిల్ థెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్‌గుప్త తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న శిబిరంలో అనుభవజ్ఞులైన ఆయిల్ థెరపిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 82475 53984,7993856327లో సంప్రదించాలని కోరారు.

- కాచిగూడ

ఫోన్ల దొంగ అరెస్ట్ ..

కాచిగూడ,జూన్ 3: ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గత నెల 31న కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాం – 2లో సర్దార్ రంగ నరేందర్ పడుకున్నాడు. పరమేశ్‌కుమార్ అతడి జేబులోని ఫోన్‌ను తీసుకొని పారిపోయాడు. నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పరమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. దొంగతనం ఒప్పుకున్నాడు. అతడి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకొని సోమవారం అరెస్ట్ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బీజీ ప్రసాద్ రావు తెలిపారు.

వ్యవస్థాపక దినోత్సవం..

త్యాగరాయగాన సభ శాస్త్రీయ కళలు, నాటకరంగానికి వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్సీ ఎస్. మధుసూదనాచారి అన్నారు. సోమవారం ఆయన చిక్కడపల్లి త్యాగరాయ గానసభ 58వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లో గానసభ ప్రాచుర్యం పొంది ఐదు దశాబ్దాలుగా సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి మాట్లాడారు. సంగీత గురువు సంయుక్త శిష్య బృందం, రాగరమ్య ఫైన్ ఆర్ట్ మంజుల శిష్య బృందం శాస్త్రీయ గాన గోష్ఠి పలువురినీ విశేషంగా అలరించింది.

- ముషీరాబాద్

పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని కుల్కుంపురా డివిజన్ ఏసీపీ మునావర్‌అలీ అన్నారు. బక్రీద్‌ను పురస్కరించుకొని టప్పాచబుత్రా పీఎస్‌లో గొడ్డు మాంసం వ్యాపారులు, పశువుల వ్యాపారులతో ఏసీపీ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు. సమావేశంలో టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ రాములు, ఎస్ఐ లు అంబేద్కర్ పాల్గొన్నారు.

- కార్వాన్

దళిత బహుజనుల బ్రతుకుల్లో వెలుగులు లేవు

రవీంద్రభారతి, జూన్ 3 : తెలంగాణ ఏర్పడి పదేండ్లు గడస్తున్నా దళిత బహుజనుల బ్రతుకుల్లో వెలుగులు లేవని బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ అన్నారు. లిబర్టి వద్ద గల దళిత బహుజన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. దళితుల బతుకులు మారాలంటే సామాజిక తెలంగాణతోనే సాధ్యమని వెల్లడించారు.

ప్రజలకు సమస్యలు లేకుండా పనిచేస్తున్నాం

మెహిదీపట్నం, జూన్ 3: ప్రజలకు అభివృద్ధిని అందించడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం టోలిచౌకి, లంగర్‌హౌస్ డివిజన్‌లకు చెందిన ప్రజలు ఎమ్మెల్యేను కలిసి డ్రైనేజీ, నీటి సమస్యలపై ఫిర్యాదులు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మైత్రి, పీస్ కమిటీ సమావేశం

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ అన్నారు. పీఎస్‌లో మైత్రి, పీస్ కమిటీ సభ్యులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

-మెహిదీపట్నం

మూడో సారి మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారని ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన నేపథ్యంలో సోమవారం బీజేపీ నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు.

- గోల్నాక,

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య..

కవాడిగూడ, జూన్ 3: ఇంట్లో ఎవరూ లేని సమయంలో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి. రాజు తెలిపిన ప్రకారం.. కవాడిగూడ ముగ్గుబస్తీకి చెందిన ఎల్లేశ్ తన భార్య మల్లిక జీహెచ్ఎంసీలో స్వీపర్‌లుగా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. భార్య మల్లిక ఉదయం డ్యూటీకి వెళ్లింది. ఎల్లేశ్ డ్యూటీకి వెళ్లకుండా ఇంట్లో ఫ్యాక్ హుక్‌కు చీరతో ఉరివేసుకున్నాడు. భార్య మల్లిక ఇంటికి వచ్చి చూసేసరికి ఫ్యాక్‌కు వేలాడుతూ కనిపించాడని తెలిపారు. గాంధీనగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఇన్‌స్పెక్టర్ డి.రాజు తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, జూన్ 3: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్ కానిస్టేబుల్ చిమ్నానాయక్ వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(35) సోమవారం శివరాంపల్లి – బుద్వేల్ రైల్వేస్టేషన్ల మధ్య రైలు పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. నీలి రంగు ప్యాంట్, కాకి రంగు చొక్క ధరించి, ఎత్తు 5.6 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 8712568495లో సంప్రదించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT, AT : HYDERABAD.
O.S. No. 1716 of 2024
Between:
BHARATH AGARWAL& others ....Plaintiffs
And
The Tahsildar/ Mandal Revenue Officer, Musheerabad, Hyderabad & All concerned ....Defendants
To,
All Concern
Please take notice that the above named Plaintiffs have filed the above O.S.No. 1716 of 2024 against you and others and the above case is posted to 10-06-2024, for your appearance kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader or through a pleader failing which the Hon'ble Court will be decide the matter on merits.
(BY ORDER OF THE COURT)
Sd/- **VISHAL KEDIA,** Advocate
21-7-763, High Court, Hyderabad-2.
Ph: 9391066568
Counsel for the Plaintiffs

గోవధను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

కాచిగూడ, జూన్ 3 : గోవధను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అన్నారు. కుద్బిగూడ కార్యాయలంలో మాట్లాడుతూ.. రోజు రోజుకూ దేశంలో గో సంతతి తగ్గుతుండటంతో రానున్న రోజుల్లో గోవులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. గోవధ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గోవులను వధిస్తున్న వారిపై అధికారులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రేమ్‌చంద్ మునోద్, వినీత్, బుహారా,అన్మోల్ అగర్వాల్ పాల్గొన్నారు.